# TELANGANA STATE PUBLIC SERVICE COMMISSION

TSPSC

## PRATHIBHA BHAVAN, M.J. ROAD, NAMPALLY, HYDERABAD

## VACANCIES IN RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS SOCIETIES (GENERAL RECRUITMENT)

Applications are invited Online from qualified candidates through the proforma Application to be made available on Commission's Website (www.tspsc.gov.in) for the following Notifications pertaining to the vacancies in various categories in different Residential Educational Institutions Societies in State of Telangana as detailed here under.

| NOTIFICATION NUMBER | CATEGORY | NO.OF VACANCIES |
|---|---|---|
| 13/2017 | Post Graduate Teacher | 921 |
| 14/2017 | Trained Graduate Teacher | 4362 |
| 15/2017 | Physical Director (School) | 6 |
| 16/2017 | Physical Education Teacher | 616 |
| 17/2017 | Art Teacher | 372 |
| 18/2017 | Craft Teacher | 43 |
| 19/2017 | Music Teacher | 197 |
| 20/2017 | Librarian (School) | 256 |
| 21/2017 | Staff Nurse | 533 |
| | **Total** | **7306** |

The Candidates are advised to visit Commission Website: **(www.tspsc.gov.in)** for detailed information and dates for submission of Online application and dates of examinations.

**Hyderabad**
**Dt: 14-04-2017**

**Sd/-**
**SECRETARY**

DIPR R.O.No.29PP/CL/Advt/1/1/2017-18, Dt: 13-04-2017

Fri, 14 April 2017
epaper.ntnews.com//c/18292451

# మార్పులతో గురుకుల నోటిఫికేషన్

## 7,306 పోస్టులు.. 18 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు

- ఎన్సీటీఈ నిబంధనల మేరకే విద్యార్హతలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులకు డిగ్రీ/పీజీల్లో 45 శాతం చాలు
- ఇతర అభ్యర్థులకు 50 శాతం ఉండాలి
- బీకాం, పీజీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వారికి అవకాశం
- డీఎడ్–డిగ్రీ వారికి అవకాశమివ్వాలని నిర్ణయం
- పూర్తి స్థాయి నోటిఫికేషన్ వచ్చాక అర్హతలపై స్పష్టత

6 లో

# మార్పులతో గురుకుల నోటిఫికేషన్

## 7,306 పోస్టులు..
## 18 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు

సాక్షి, హైదరాబాద్: గురుకుల ఉపాధ్యాయులు, ఇతర పోస్టుల భర్తీకి తొమ్మిది కొత్త నోటిఫికేషన్లు (రీ నోటిఫికేషన్స్) గురువారం జారీ అయ్యాయి. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సీటీఈ) మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) మొత్తంగా 7,306 పోస్టులతో ఈ నోటిఫికేషన్లను జారీ చేసింది. అభ్యర్థులు ఈనెల 18వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని.. పూర్తి వివరాలను త్వరలో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని తెలిపింది. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) పోస్టులకు బీఎడ్‌తో పాటు పీజీలో 60 శాతం మార్కులు, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ) పోస్టులకు బీఎడ్‌తోపాటు డిగ్రీలో 60 శాతం మార్కులు ఉండాలన్న నిబంధనపై తీవ్ర వ్యతిరేకత



వ్యక్తమైన విషయం తెలిసిందే. దాంతో ఈ విషయంలో సీఎం జోక్యం చేసుకుని మార్పులు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఎన్‌సీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా సంక్షేమ శాఖలు రూపొందించిన నిబంధనలతో తాజా నోటిఫికేషన్లు జారీ అయ్యాయి.

**తాజా నిబంధనలు ఇలా..**

తాజా నోటిఫికేషన్ ప్రకారం.. ఉపాధ్యాయ పోస్టులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగ అభ్యర్థులు బీఎడ్‌తోపాటు పీజీ, డిగ్రీలో 45 శాతం మార్కులు సాధించి ఉంటే చాలు. ఇతరులు బీఎడ్‌తో పాటు 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మెన్‌కు రిజర్వేషన్ ఉంటుంది. ఇక డీఎడ్-డిగ్రీ పూర్తి చేసిన వారికి టీజీటీ పోస్టుల్లో అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. బీకాం వారికి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చేసిన వారికి కూడా పోస్టుల్లో అర్హత కల్పించినట్లు సమాచారం. టీజీటీ పోస్టులకు అభ్యర్థులు బీఎడ్‌తో పాటు టెట్‌లోనూ అర్హత సాధించి ఉండాలి. అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలు పూర్తిస్థాయి నోటిఫికేషన్ వచ్చాకే వెల్లడికానున్నాయి.

### ఇవీ కేటగిరీలు, శాఖల వారీగా పోస్టులు

| కేటగిరీ | సోషల్‌వెల్ఫేర్ | విద్యాశాఖ | బీసీ | గిరిజన | మైనారిటీ | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| టీజీటీ | 1,281 | 74 | 1,170 | 621 | 1,216 | 4,362 |
| పీజీటీ | 257 | 136 | 83 | 165 | 280 | 921 |
| ఫిజికల్ డైరెక్టర్ | - | - | - | 6 | - | 6 |
| పీఈటీ | 182 | 22 | 135 | 83 | 194 | 616 |
| ఆర్ట్ టీచర్ | 63 | 15 | 69 | 30 | 195 | 372 |
| క్రాఫ్ట్ టీచర్ | 3 | 14 | 26 | - | - | 43 |
| మ్యూజిక్ టీచర్ | 92 | 14 | 52 | 39 | - | 197 |
| స్టాఫ్ నర్సు | 121 | 32 | 135 | 50 | 195 | 533 |
| లైబ్రేరియన్ | 137 | - | 119 | - | - | 256 |
| మొత్తం | 2,136 | 307 | 1,789 | 994 | 2,080 | 7,306 |